# పత్రికా ప్రకటన

తేది.31.07.2017.

## స్వీట్‌షాపులో దొంగతనానికి పాల్పడిన జువనైల్

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.30.07.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధి ఫెర్రీఘాట్ మెట్ల వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఒక జువనైల్‌ను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధి గుంటుపల్లికి చెందిన 16 సం॥ల జువైనల్ ది.19.07.2017న ఉదయం 7 గంటల సమయంలో గుంటుపల్లి రైల్వే రోడ్డులో ఉన్న ఒక స్వీట్‌షాపులోకి సంబంధిత యజమాని లేని సమయంలో ప్రవేశించి క్యాష్‌బాక్స్‌లో ఉన్న రూ.1,000/-లు దొంగిలించినట్లు వెల్లడి కావడంతో సిసిఎస్ పోలీసులు జువైనల్‌ను అదుపులోకి తీసుకుని రూ.500/-ల నగదు స్వాధీనం చేసుకోవడంతో పాటు అతన్ని జువనైల్ హోమ్‌కు పంపడం జరిగింది.

-- xx --